విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
22-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 110

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# దేశ వ్యతిరేకి!

- కాంగ్రెస్‌పై మోదీ నిప్పులు
- అధికారమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం
- చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అండదండలు
- నామ్ రూప్ సభలో ప్రధాని
- భారీ ఎరువుల ప్లాంట్ ప్రారంభం
- రెండు రోజుల పర్యటనకు తెర



2లో

## తెలుగు రాష్ట్రాల్లో బెంబేలెత్తిస్తున్న చలి..

- తెలుగు రాష్ట్రాల్లో దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు..
- ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు..
- తెలుగు రాష్ట్రాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదు..



# ముందు అసెంబ్లీకి రండి

- కృష్ణా, గోదావరి జలాలపై సభలో చర్చకు సిద్ధమా?
- సభకు వస్తే గౌరవంగా చూసుకునే బాధ్యత నాది..
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్
- కృష్ణా జలాల్లో 36% చాలని సంతకం చేసింది కేసీఆరే
- అందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఏపీలోని పట్టిసీమ ప్రాజెక్టును పొగిడింది కేసీఆరే
- ఆయన సభలు పెట్టిన చోటల్లా ఆ వీడియోలు ప్రదర్శిస్తాం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: 'కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగింది. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం), తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలు అని సంతకం పెట్టింది కేసీఆరే.



## పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలి..

- నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది..
- పార్టీ కార్యక్రమాల అమలుతీరును నిరంతరం పర్యవేక్షించాలి..
- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

అందరికీ పార్టీనే సుప్రీం.. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని మంత్రి నారా లోకేష్ టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో మంత్రి సమావేశం

## ప్రభుత్వాన్ని ఎండగడదాం

- ఉద్యమ కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం
- పార్టీ సంస్థాగత నిర్మాణంపైనా పలు సూచనలు
- 'పాలమూరు'కు జరుగుతున్న అన్యాయంపై ప్రధానికి లేఖ రాయాలని నిర్ణయం
- చేవెళ్ల, మల్లేపల్లితో పాటు మహబూబ్‌నగర్‌లో ఏదో ఒకచోట సభ

2లో



# తెలుగు రాష్ట్రాల్లో బెంబేలెత్తిస్తున్న చలి..

ఒండు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ఇళ్ల నుంచి జనం బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో లేని విధంగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కేవలం ఉదయం పూట మాత్రమే కాదు.. రాత్రి సమయాల్లో కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది. తెలంగాణ వ్యాప్తంగా 4.5 నుంచి 11.2 డిగ్రీల సెల్సియస్ మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. సంగారెడ్డిలో అతి తక్కువ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. 10 ఏళ్ల రికార్డు స్థాయిలో చలి ప్రజలను బెంబేలెత్తిస్తోంది. అయితే, ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ లో కూడా గడ్డ కట్టించే చలి ఉంటుంది. ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట్ మినహా మిగిలిన జిల్లాల్లో 10 డిగ్రీల లోపు, హైదరాబాద్‌లో 10 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 5.4, మెదక్‌లో 5.4, వికారాబాద్‌లో 8. 2 ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ప్రతి చోటా సాధారణం కంటే అతి తక్కువ సెల్సియస్ నమోదు అవుతున్నాయి. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆది, సోమవారాల్లో చలి తీవ్రత అధికంగా ఉండబోతుందని హెచ్చరించారు. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్పంగా 5 డిగ్రీల లోపు సెల్సియస్ నమోదు అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంత ప్రజలు చలి తీవ్రతను ఎదుర్కొంటున్నారు.


## ఓటమిని అంగీకరించని వ్యక్తి వాజ్ పేయ్..

అటల్ మోడీ సుపరిపాలన యాత్ర రాజమహేంద్రవరానికి చేరుకుంది. ఈ యాత్ర సభలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. అటల్ జి ఒక స్ఫూర్తి దాత అభివృద్ధి ప్రధాత అని, అసమాన్య నాయకుడు అని కొనియాడారు. 6 సంవత్సరాలు ప్రతి పక్షంలో ఉన్నారని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రజల కష్టాలని కవితా రుపంలో అద్భుతంగా పార్లమెంట్ లో కనబరిచారన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేలా తనదైన శైలిలో మాట్లాడేవారు. ఆరోజు వేసిన పునాదుల కారణంగా 21 రాష్ట్రాల్లో యన్డీఎ నేడు అధికారంలో ఉందని తెలిపారు. కనెక్టవిటీ రెవెల్యూషన్ ని తీసుకొచ్చారు.. ఐటీ, టెలికం, జాతీయ రహదారులు కనెక్టివిటీతో పాటు, పొలిటికల్ కనెక్టివిటీ కూడా ఆయన ప్రారంభించారన్నారు. ఓటమిని అంగీకరించని వ్యక్తి వాజ్ పేయ్ అని వెల్లడించారు. కాలం రాసిన గీతను చెరిపేసి కొత్త చరిత్ర రాస్తానని చెప్పి రాశారన్నారు. దేశ ప్రజలకి, దేశ రైతంగానికి ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అటల్ జి అని కితాబిచ్చారు. ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ కళాశాలలని 7రాష్ట్రాలలో నిర్మించేలా చేశారు. దేశమంతా రహదారులు నిర్మిస్తే నేడు మరింత విస్తరించేలా వాటిని మోడీ నిర్మాణాలు చేపట్టారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. మెట్రో స్థాయి నుంచి వందే భారత్ వరకు అభివృద్ధి చెందింది.. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారంతో నేడు ఆంధ్రప్రదేశ్ లో మెట్రో రైలు నిర్మాణం జరగబోతుందని తెలిపారు. టెలికామ్ సంస్కరణలు, డిజిటల్ రెవెల్యూషన్ తీసుకొచ్చారని తెలిపారు. వందేభారత్ నుంచి బుల్లెట్ ట్రైన్లను మోడీ నడుపుతున్నారని అన్నారు. విద్యా వ్యవస్థలో వాజ్ పేయ్ మార్పులు తెస్తే.. మోడీ.. అనేక యూనివర్సీలను తెచ్చారని ప్రశంసించారు. వాజ్ పేయ్ జాతీయ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుడితే.. నేడు మోడీ ఎక్స్ ప్రెస్ రోడ్లు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. నిర్మాణాత్మక చర్యల కారణంగా దేశం ఆర్దికాభివృద్ధిలో నాలుగో స్థానికి తెచ్చారని వెల్లడించారు. 2047 నాటికి మొదటి స్థానానికి దేశం వచ్చే దిశగా మోడీ పాలన సాగుతుందన్నారు. 2014 లో చంద్రబాబు మోడీ సారధ్యంలో ఏపీ అభివృద్ధి చెందిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రాక్షస పాలనతో రాష్ట్రం వెనక్కి వెళ్లిందని మండిపడ్డారు. మళ్లీ కూటమి పాలనలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని తెలిపారు. విశాఖ, కోస్తా, రాయలసీమల్లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు.

## ప్రభుత్వాన్ని ఎండగడదాం



సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. నందినగర్ నివాసం నుంచి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆయన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటినుంచి రాత్రి ఏడున్నరకు ఆయన తిరిగి వెళ్లేంత వరకు అక్కడ ఉత్సాహపూరిత సందడి వాతావరణం నెలకొంది. కాగా కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కీలక సమావేశంలో సుమారు 450 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎండగట్టేలా బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ చేపట్టడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ.. ఈ మూడు జిల్లాల్లో బహిరంగ సభల నిర్వహణ, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో దశల వారీగా చేపట్టాల్సిన ఆందోళన కార్యక్రమాల తీరును వివరించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, నల్లగొండ జిల్లా మల్లేపల్లితో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో ఏదో ఒక చోట బహిరంగ సభ నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తమైంది. తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో సభను నిర్వహించేందుకు ఒకటి రెండు రోజుల్లో జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ అవుతారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మహబూబ్‌నగర్ సభను సంక్రాంతి లోపు నిర్వహించాలని నేతలు అభిప్రాయపడ్డారు. 'పాలమూరు'కు జరుగుతున్న అన్యాయంపై ప్రధాని మోదీకి లేఖ రాయాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వ నమోదును ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో చేయాలనే అంశంపై పార్టీ నేతల నుంచి కేసీఆర్ అభిప్రాయాలు కోరారు. రెండు విధానాల్లో సభ్యత్వ నమోదు చేయాలని, సభ్యత్వ నమోదుకు ఇన్‌చార్జిలను నియమించాలనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే పార్టీ సభ్యత్వ నమోదు పేరిట డంబాచారాలకు పోకుండా పార్టీ పట్ల నిబద్ధత ఉండే వారికే సభ్యత్వం ఇవ్వాలని కేసీఆర్ సూచించారు. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూలును సంక్రాంతి తర్వాత ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.




## పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలి..

(మొదటి పేజీ తరువాయి)


అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఆయా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేలా జోనల్ కోఆర్డినేటర్లు చొరవ చూపాలి అన్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు పర్యవేక్షించాలి. ఏమైనా లోటు పాట్లు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్ లో ఉన్న అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలి.. మిగిలిన సంస్థాగత కమిటీల నియామకం కూడా పూర్తి చేయాలని నారా లోకేష్ ఆదేశించారు. ఇక, నియోజకవర్గాల్లో జరిగే గ్రీవెన్స్ లలో సమస్యలు ఎంత వరకు పరిష్కారం అవుతున్నాయని మంత్రి లోకేష్ అడిగారు. కోఆర్డినేటర్లు దీనికి సంబంధించిన నివేదికను తయారు చేయాలని సూచించారు. డీడీఆర్సీ సమావేశం జరిగే రోజే ఇంఛార్జ్ మంత్రి ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరుపుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయ నిర్మాణం గురించి ఇంఛార్జి మంత్రితో కలిపి కోఆర్డినేటర్లు చర్చించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న పార్టీ కమిటీలపై దృష్టి పెట్టాలి.. మిగిలిన నామినేటెడ్ పదవులకు అర్హులైన అభ్యర్థుల జాబితాను రెడీ చేయాలి..

# ముందు అసెంబ్లీకి రండి

(మొదటి పేజీ తరువాయి)

ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతాం. కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం. ఒక్కో అంశంపై రెండేసి రోజులు చర్చకు సిద్ధమన్నా సరే' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని అన్నారు. సభలో ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. 'కేసీఆర్ సభకు రాకుంటే ఆయన చెంచాలతో చ ర్చించాలా? వారికేం తెలుసు' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... అసెంబ్లీ ఎన్నికలు అయిన రెండేళ్ల తర్వాత, పార్లమెంటులో గుండుసున్నా అయ్యాక, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోయాక, పంచాయతీ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయాక అయినా కేసీఆర్ బయటికొచ్చారు.. సంతోషం. ప్రజల తీర్పుల తర్వాత అయినా ఆయన మారారేమో అనుకున్నా. కానీ రెట్టించిన ఉత్సాహంతో అబద్ధాలు చెప్పారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల జ్ఞాపకశక్తి మీద నమ్మకం లేదేమో కానీ.. నాకు ఉంది. అందుకే కేసీఆర్ చేసిన పాపాలు, ఘోరాలకు ప్రజలు ఎప్పటికప్పుడు ఎన్నికల్లో తీర్పులు ఇస్తూనే ఉన్నారు. కరడుగట్టిన నేరగాడు అయినా కొంత మారతాడు. కానీ, కేసీఆర్ మాత్రం జంకులేకుండా రంకు మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం వాటా చాలని శాశ్వతంగా రాసిచ్చేసిందే కేసీఆర్. ఇది దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టించే మాటలు మాట్లాడుతున్నారు. మేం వచ్చాకే కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కొట్లాడుతున్నాం. కర్ణాటక నుంచి కృష్ణా నీళ్లు తెలంగాణలోకి ప్రవేశించగానే జూరాల నుంచే ఆ నీటిని ఒడిసిపట్టాలి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకోవాలి. కానీ కేసీఆర్ నీరంతా రాయలసీమకు వెళ్లాక అక్కడి నుంచి తెలంగాణకు తీసుకునేలా ఒప్పుకున్నారు. మూతి దగ్గర నుంచి తీసుకోవాల్సింది తోక దగ్గర పెట్టారు. పైపులు, కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసం తెలంగాణ ప్రయోజనాలను అమ్మేశారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, మల్యాల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలను పొగిడిందే కేసీఆర్. ఏపీ జలదోపిడీకి దోహదం చేసిందే ఆయన. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు సాగునీటి రంగంపై ఖర్చు చేశామన్నారు. ఇందులో రూ.1.80 లక్షల కోట్ల బిల్లులు ఇచ్చామన్నారు. కానీ, కృష్ణా నదిపై ఉన్న భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల్లో ఒక్కటైనా పూర్తిచేశారా? ప్రాజెక్టుల డబ్బులొచ్చే న ల్లా నీ ఇంట్లో ఇప్పుకున్నారు నగదంతా నీ ఇంటికి వచ్చింది. సంగెంబండ ప్రాజెక్టుకు అడ్డంగా ఉన్న బండను పగలగొట్టేందుకు కూడా డబ్బులివ్వలేదు. మేం వచ్చాక నిధులిచ్చాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకునాడు తాము 90 టీఎంసీల నీళ్లు అడిగితే.. ఇప్పుడు 45 టీఎంసీలకే ఒప్పుకున్నారని కేసీఆర్ ఆరోపించారు. ఆయన అసలు నికరజలాలు అడగ నే లేదు. కృష్ణా నది నికర జలాల్లో 36 శాతానికి ఒప్పుకోకుండా వాటా పెంచుకుని... అందులోనే ఆ నీటిని అడిగి ఉండొచ్చు కదా! కానీ, 45 టీఎంసీలు మైనర్ ఇరిగేషన్ కింద (నికర జలాలు) అడిగారు. మరో 45 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నుంచి కృష్ణా నదికి పట్టిసీమ ద్వారా నీటిని తరలించినందుకు.. అందులో కూడా వాటాగా అని చూపించారు.

# దేశ వ్యతిరేకి!



నామ్ రూప్: ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఆ పార్టీ తలమునకలుగా ఉందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అన్నివిధాలా సాయం చేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. 'అందుకే ఓటర్ల జాబితా సవరణను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఓటు బ్యాంకు తప్ప దానికి మరేమీ పట్టదు. ఎలాగైనా అధికారాన్ని ఒడిసిపట్టడమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం' అని ఎద్దేవా చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలున్న అసోంలో దిబ్రుగఢ్ జిల్లాలోని నామ్ రూప్ లో రూ.10,601 కోట్లతో నిర్మించిన భారీ ఎరువుల కర్మాగారాన్ని ఆదివారం ప్రధాని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ను దునుమాడారు. "ఆ రాష్ట్రంపై దానిది ఎప్పుడూ సవతి ప్రేమే. అస్సామీల అస్తిత్వం, సంస్కృతి, ప్రతిష్ఠ కాంగ్రెస్‌కు ఏనాడూ పట్టలేదు. వాటి పరిరక్షణకు పాటుపడుతున్నది బీజేపీ మాత్రమే. కాంగ్రెస్ అనే విషం బారినుంచి అస్సాంను కాపాడాల్సిన అవసరముంది . ఈ విషయంలో బీజేపీ ఒక కవచంలా నిలుస్తుంది' అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల హింసాకాండకు శాశ్వతంగా తెర దించేందుకు బీజేపీ ఎంతో కృషి చేస్తోందన్నారు. నాటి అహోం రాజా వంశ పాలనలో ఉన్నంత శక్తిమంతంగా అసోంను తీర్చిదిద్ది తీరుతామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని మోదీ చెప్పారు. దేశానికి కాంగ్రెస్ ఎన్ని ద్రోహాలు చేసిందో లెక్కే లేదని మోదీ అన్నారు. దాంతో, 12 ఏళ్లుగా తమ సర్కారు ఎంతగా సరిచేస్తున్నా, ఇంకా చక్కదిద్దాల్సిన తప్పిదాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకొచ్చారు. 'అసోం ఆణిముత్యం భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటిస్తే బాహాటంగా వ్యతిరేకించిన చరిత్ర కాంగ్రెస్ ది! 'ఆడిపాడే వారికి మోదీ భారతరత్న ఇస్తున్నాడు' అంటూ ఎద్దేవా చేసి అస్సామీల మనసులకు తీరని గాయం చేసింది' అని మండిపడ్డారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ విభాగం ఏర్పాటు చేసినా వ్యతిరేకించిన కాంగ్రెస్ ను ఏమనాలో కూడా అర్థం కావడం లేదన్నారు. పారిశ్రామికీకరణ, కనెక్టివిటీ అస్సాం కలలు క్రమంగా సా చేస్తున్నాయంటూ హర్షం వెలిబుచ్చారు. సభకు మహిళలు భారీగా తరలిరావడం హర్షణీయమని మోదీ అన్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో తాను భేటీ అయినపుడు ఆయనకు అసోం బ్లాక్ టీ పొడి కానుకగా ఇచ్చినట్టు గుర్తు చేశారు. ప్రధాని మోదీ ఆదివారం ఉదయం అసోంలో బ్రహ్మపుత్రా నదిలో బోటు షికారు చేశారు. వినూత్నంగా క్రూయిజ్ షిప్ లో విద్యార్థులతో గంటపాటు పరీక్షా పే చర్చా కార్యక్రమం జరిపారు. పలు స్కూళ్లకు చెందిన 25 మంది స్టూడెంట్లు ఇందులో పాల్గొన్నారు.

# మహారుద్ర సహిత సహస్రచండీ యాగం జయప్రద చేయండిమెల్లూరి నవీన్ శర్మ





**తుర్కయంజాల్,డిసెంబర్ 21, ప్రభాత సూర్య:**లోక కల్యాణం కోసమై , దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడ మెయిన్ రోడ్ సాగర్ హైవే నందు దాదాపుగా 8 ఎకరాల స్థలంలో " మహారుద్ర సహిత సహస్రచండీ" మహాయాగాన్ని సంకల్పించింది... అందులో భాగంగా ఈరోజు పత్రిక ఆవిష్కరణను యాగస్థలంలో యాంజల శ్రీనివాస్ శర్మ గారి చేతుల మీదుగా జరుపుకోవడం జరిగింది... ఈ యాగం జనవరి28 నుండి ఫిబ్రవరి 1, 2026 వరకు ఏకోత్తర వృద్ధిగా , పంచాహ్నిక దీక్షా విధానంతో కొనసాగుతుంది...ప్రతి నిత్యం ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చండీ అనుష్టానములు, రుద్ర పారాయణాదులు, కల్యాణ ములు, విశేష వాహన సేవలు , అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటా యి...ఈ కార్యక్రమాలన్నీ పుష్పగిరి శంకరాచార్య స్వామి వారి పర్యవేక్షణలో కొనసాగుతాయి.ఈ కార్యక్రమంలో మొద్దు లచ్చి రెడ్డి, రవీందర్ రెడ్డి, సామ సంజీవ్ రెడ్డి, కొత్తకుర్మ శివ కుమార్,ఎలిమినేటి నరసింహ రెడ్డి,కోషికే ఐలయ్య, కుంట గోపాల్ రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి, దోసాడా జంగారెడ్డి, పన్నాల సురేందర్ రెడ్డి, గుత్తా మహేందర్ రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్,తుల్లా నరసింహ గౌడ్, చెరుకు రఘునాథ్, మధు సుధన్, ఎల్మటి జయేం దర్ రెడ్డి, దోసాడా రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉద్యోగ,కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది





**తుర్కయంజాల్,డిసెంబర్ 21, ప్రభాత సూర్య:** తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ఆర్టికల్ 371 డి ప్రకారం స్థానిక నిరుద్యోగులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగ సంఘం నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసం సోమయాజిగూడలో కలిసి వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నారిమల్ల వెంకటేష్,మున్సిపల్ కార్మికుల విభాగం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్,భీష్మ చారి,తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ ఉత్సవానికి ఆదివారం మినిస్టర్ అఫ్ టెక్స్టైల్స్ , అగ్రికల్చర్ ,మార్కెటింగ్ , కోఆపరేషన్ తెలంగాణ ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శిల్పారామం కి విచ్చేసి డప్పు వాయించి "అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ" ను ప్రారంభించారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ శ్రీ కిషన్ రావు , వీవర్ సర్వీస్ సెంటర్ హెడ్ అరుణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. మేళ కొరకు ఏర్పాటు చేసిన చేనేత కళాకారుల స్టాల్స్ ను కలియతిరిగి చూసారు. వారితో మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలన చేసి కళాకారుల నృత్య ప్రదర్శన తిలకించారు. హైదరాబాద్ అస్సాం అసోసియేషన్ వారి సంగీతం, బిహు నృత్యాలు , హ్యాంగ్ కాంగ్ నుండి విచ్చేసిన ఆంధ్రనాట్యం కళాకారులూ శ్రీ సంజయ్ వాడపల్లి బృందం ఆగమ నర్తనం, కుంభహారతి, పుష్పాంజలి, శివ కైవారం,ఆధ్యాత్మ రామాయణ కీర్తన, సీత స్వయంవరం, నవజనార్ధన పారిజాతమ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. వరంగల్ నుండి విచ్చేసిన కళాకారులూ శ్రీ శంకరాధిత్య మరియు వేదశ్రీ గారి కర్ణాటక గాత్ర కచేరి అలరించింది.

## ఘనంగా మియాపూర్ డివిజన్ లో సెమిక్రిస్మస్ వేడుకలు .. పాల్గొన్న సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు

మియాపూర్ ప్రభాత సూర్య : చిట్టిబొమ్మాస్ ఫ్యామిలీ ఆహ్వానం మేరకు మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కు అతిథులు గా సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ తో పాటు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం జరిగింది. యేసు క్రీస్తు చూపిన బాటలో ప్రజలు ప్రేమ, దయా, కరుణా, మరియు క్షమా గుణాలు కలిగి తోటి వారి కి మేలు చేసేలా క్రియలు ఉండాలని అన్నారు. సమస్త క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ ,ప్రశాంత్,సత్యనారాయణ, బాబ్జి, ఎం.ఆర్.కె.చౌదరి, గిరి, వినోద్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండుగగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కు చెందిన అయ్యావార్ సతీష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి అయ్యావార్ సతీష్ గురు స్వామి నిర్వహించారు,హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషకాలు దేవాలయ మహాపడి మెట్లకు పడి వెలిగించి ఘనంగా నిర్వహించనారు. ఈ సందర్భంగా స్వామి లు మాట్లాడుతూ అయ్యప్ప భక్తుడిగా ఈ యొక్క కార్యక్రమంలో లీనమై భక్తి భావంతో అత్యంత భక్తి నిష్టలతో ఈ యొక్క పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఈ వెంకటేశ్ గురు స్వామి,రవి కన్నె స్వామి,సాయి స్వామి,అఖిలేష్ స్వామి,రవి స్వామి, రాము స్వామి తదితరులు పాల్గొన్నారు...



## ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి స్నేహబంధాన్ని చాటుకున్న మిత్రులు

### స్నేహితుని కుటుంబానికి 74,000 వేల ఆర్థిక సాయం అందజేత...

2001-2002 పదవ తరగతి బ్యాచ్ యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులుమర్రిగూడ డిసెంబర్ 21 ప్రభాత సూర్యమర్రిగూడ మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ నవంబర్ 8న రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామంలో తాను నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించడం జరిగింది, మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు, వెంకటేష్ తో పాటు పదవ తరగతి విద్యను అభ్యసించిన 2001-2002 పదవ తరగతి బ్యాచ్ యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లాస్ మెంట్స్ అందరూ కలిసి 74 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అజిలాపురం గ్రామంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ చిత్రపటానికి స్నేహితులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అతనికి ఉన్న స్నేహబంధాన్ని తలచుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంకటేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పునూతల కృష్ణయ్య, రొక్కం మసూదన్ రెడ్డి, వెంకట్ బాబు, పాండురంగారెడ్డి, సిద్ధపురం జంగయ్య, వల్లముల శ్రీను, నారోజు రామాచారి, రమేష్,శ్రీను,కొండల్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో లత శారీస్ కలెక్షన్ ప్రారంభం



**నల్గొండ డిసెంబర్ 21 ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం రైల్వే స్టేషన్ రోడ్ క్రాంతి నగర్ కాలనీ యూరో విజన్ హాస్పిటల్ ఎదురుగా ఆదివారం శివశంకర్ లత లు లతా సారీస్ కలెక్షన్ షాపును ప్రారంభించి మాట్లాడారు మా యొక్క షాప్ ప్రత్యేకతలు పట్టు, ఫ్యాన్సీ కాటన్ శారీస్, లైనింగ్స్, పంజాబీ డ్రెస్ మెటీరియల్, బ్లౌజ్ పీసులు, కిడ్స్ వేర్ మరియు వివిధ రకాల బ్యాంగిల్స్ లభించునని నాణ్యమైన, సరసమైన ధరలకు ప్రత్యేక డిస్కౌంట్ లభించునని ఈ యొక్క అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పురుషోత్తం, తిరుపతిరావు, కోటేశ్వరి, సైదమ్మ, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ మహాయజ్ఞానికిరావుల ఎల్లప్ప ధర్మపత్ని శ్రీమతి మాధవి



**గట్టుప్పల్ ప్రభాత సూర్య డిసెంబర్ 21:**గట్టుపల్ మండలం వేల్మకన్నె గ్రామంలో.శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ మహాయజ్ఞానికి ఒక పవిత్రమైన.ఆరంభంగా.సుమారు ఐదు లక్షల రూపాయల విలువైన తమ స్వంత భూమిని భక్తి శ్రద్ధలతో శ్రీ రావుల ఎల్లప్ప ధర్మపత్ని శ్రీమతి మాధవి గార్లు భూదానంగా సమర్పించడం అత్యంత మహత్తరమైన, ఆదర్శప్రాయమైన కార్యం.ఈ పుణ్యకార్యాన్ని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి, వెల్మకన్నె ఆధ్వర్యంలో అత్యంత శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తోంది. ఇది కేవలం ఒక దేవాలయ నిర్మాణం మాత్రమే కాక, గ్రామ అభివృద్ధికి, భక్తి ఐక్యతకు నిదర్శనంగా నిలవనుంది ఈ కార్యక్రమంలో రావుల రమేష్.భీమనపల్లి అచ్చయ్య. మాజీ ఎంపీటీసీ కంపె దుర్గయ్య. చలమల్ల నర్సిరెడ్డి.గంజి ఇన్నారెడ్డి.దెందే. నాగరాజు.కృష్ణారెడ్డి.దెందే.జంగయ్య భీమనపల్లి శంకర్.భీమనపల్లి రాజు.అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదుపరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు హార్ధిక శుభాకాంక్షలు-బోయ సృజన్ భరద్వాజ్



చౌటుప్పల్.డిసెంబర్ 21. ప్రభాత సూర్య :ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన చౌటుప్పల్ మండలంలోని26 గ్రామాలలో ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు బోయ సృజన్ భరద్వాజ్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్, ఇతర పార్టీలకు చెందిన నాయకులతో కలిసి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకోవాలని నూతన పాలకవర్గాలకు విజ్ఞప్తి చేశారు.

# అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ఈ నెల 22 న అరబిందో ఫార్మా కంపెనీ యూనిట్ వన్ లోపారిశ్రామిక ప్రమాదాలపై మాక్ డ్రిల్**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 21 :** పారిశ్రామిక ప్రమాదాలపై హత్నూర మండలం బోరపట్ల వద్ద గల అరబిందో ఫార్మా లిమిటెడ్ యూని ట్ వన్ లో ఈ నెల 22 న మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. పారిశ్రామిక ప్రమాదాలు సంభవించిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయి సన్నద్ధతతో ఉండాలనే ఉద్దేశంతో ఈ నెల 22న సాయంత్రం 5:00 గంటలకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని అరబిందో ఫార్మా కంపెనీ యూనిట్ వన్ ప్రాంగణంలో ప్రయోగాత్మకంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మాక్ ఎక్సర్ సైజ్ జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ( ఎన్.డి.ఎం.ఏ ) సహకారంతో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల్లో ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, శాఖల మధ్య సమన్వయం, సహాయక చర్యల వేగం, లోపాలు, వ్యవస్థల సామర్థ్యం, సమన్వయం వంటి అంశాలను పరిశీలించడమే ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశ మని అన్నారు. మాక్ డ్రిల్‌లో ప్రమాదం సంభవించి నప్పుడు చేపట్టే చర్యలు, ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గాయపడిన వారికి ప్రాథమిక వైద్యం అందించడం, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు, పోలీస్ భద్రత, రెవెన్యూ మరియు వైద్య శాఖల సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలను ప్రత్యక్షంగా ప్రదర్శించ నున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ, పోలీస్ , వైద్య , రెవెన్యూ, పరిశ్రమలు, తదితర శాఖలతో పాటు అరబిందో ఫార్మా యాజమాన్యం, ఉద్యోగులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# నూతన గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు హార్దిక శుభాకాంక్షలు


**మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21( ప్రభాత సూర్య ) :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపం చాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకోవాలని నూతన పాలకవర్గాలకు విజ్ఞప్తి చేశారు.

# నూతన వస్త్రలంకరణ & జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**




**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గోసు కొండ గాలయ్య - గాల్లమ్మ దంపతుల కుమారుడు గోసుకొండ ప్రభాకర్ -మల్లిక దంపతుల కుమారులు నాగసువాన్, సుజిత్ నూతన వస్త్రాలంకరణ, కూతురు వమిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,10వ వార్డ్ మెంబర్ నీళ్ల అనిత శంకర్, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గోసుకొండ లింగస్వామి, గడ్డం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ అభివృద్ధికి చేయూతనందించిన కాసర్ల సోదరులు

**60 వేల రూపాయలతో లక్కారం దేవాలయంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి...**

**దాతృత్వం చాటుకున్న కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విజయవర్ధన్ రెడి**




**చౌటుప్పల్. డిసెంబర్ 21, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ నీటి సంఘం అధ్యక్షులు, వీరబ్రహ్మేంద్రస్వామి, శివాలయం, హనుమాన్ దేవాలయాల మాజీ అధ్యక్షులు కాసర్ల నర్సిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. స్వర్గీయ కాసర్ల నర్సిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కాసర్ల శ్రీనివాసరెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి ,విజయవర్ధన్ రెడ్డి లు ఆదివారం లక్కారం గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి, శివాలయం, హనుమాన్ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కొరకు వాటర్ ట్యాంక్ పిల్లర్, సింటాక్స్ ట్యాంక్, నీటి సంపు, ప్లంబింగ్ సమాను,అలాగే 60 వేల రూపాయలతో దేవాలయంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి ఏర్పాటుకు చేయూతనందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వారి చేతుల మీదుగా వాటర్ ట్యాంక్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... స్వర్గీయ కాసర్ల నర్సిరెడ్డి లక్కారం గ్రామానికి ఒక పెద్ద దిక్కుగా ఉండేవారని, ఎంతో మంది నిరుపేదలకు, గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఎప్పుడూ ప్రేమగా పలకరించే నర్సిరెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వారి మరణం ఎప్పటికీ తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. వారి జ్ఞాపకార్థం దేవాలయ అభివృద్ధికి సహకరించిన వారి కుమారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. దేవాలయంలో వాటర్ ట్యాంక్,ప్లంబింగ్, నీటి సంపు ఏర్పాటు చేసినందుకు కాసర్ల నర్సిరెడ్డి ముగ్గురి కుమారులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,విజయవర్ధన్ రెడ్డిలకు, కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, పాశం సంజయ్ బాబు,దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక శశిధర్ రెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి, గుండెబోయిన ఐలయ్య యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడానికి బీజేపీ కుట్ర

**కేంద్ర ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తాం.**

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 21:** ఆలిండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని,అలా చేస్తే పేద,బడుగు బలహీన వర్గాల ఉసురు తగిలి బీజేపీ ప్రభుత్వం కూలిపోతుం దన్నారు. 2004 డిసెంబర్21 అప్పటి యూపీఏ ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం పార్లమెంటులో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. కరువు కాలంలో ఉన్న పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనిదినాలు కల్పించడం కోసం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఈ పథకాన్ని తీసుకు వచ్చినట్లు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. కాగ నేటి బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రూపురేఖలు లేకుండా చేసి వేరే పేరు మార్చాలని చూస్తోందన్నారు. దానికి నిరసన గా ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా,నిరసన కార్యక్రమం చేపట్టారు. కావున మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని చూస్తే కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు చూస్తూ ఊరుకోరన్నారు .దేశం కోసం,దేశ ప్రజలకోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీలో మాత్రం రావణాసురుని వారసులున్నారన్నారు. కేవలం మతం పేరు చెప్పుకొని బతికే బీజేపీ పార్టీని అంతం చేసే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఉపాధి హామీ పథకం అంటేనే పేదోడి పథకమని ఈ పథకాన్ని నిరుగార్చకుండా బీజేపీ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని ఆలోచన పేద ప్రజల కడుపు కొట్టేలా ఉందని,వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తాం అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్



**చౌటుప్పల్. డిసెంబరు 21. ప్రభాత సూర్య :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో విజయం సాధించి నేడు ప్రమాణస్వీకారం చేయుచున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డు మెంబర్లకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. అలాగే గ్రామాలలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలను శరవేగంగా అభివృద్ధి చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు . గ్రామపంచాయతీ సర్పంచులు ఇతర నాయకులతో కలిసి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని,గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకొని పోవాలని నూతన పాలకవర్గాలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలోని సర్పంచులు సంక్షేమ ఫలాలను ప్రతి పేదవారికి అందేలా చూడాలని తెలిపారు. గ్రామాలే పట్టణాలకు పట్టుకొమ్మలని అటువంటి గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం బాధ్యతగా గుర్తించాలని తెలిపారు.

## గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు హార్దిక శుభాకాంక్షలు

**పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21(ప్రభాత సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతన పాలకవర్గానికి కృతజ్ఞత తెలిపారు.

# ఈ బిజి గ్రూప్ టాలీవుడ్ ప్రో లీగ్ (టి పి ఎల్) ప్రారంభం..





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలుగు సినిమా పరిశ్రమ తరపున ప్రముఖ నిర్మాత దిల్ రాజు ల్యాండ్‌మార్క్ క్రికెట్ లీగ్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్ మరియు సురేష్ రైనా హాజరయ్యారు. జట్ల, ఫ్రాంచైజ్ ఆధారిత లీగ్‌గా ప్రణాళిక చేయబడింది, ఏటా రెండు సీజన్‌లతో ప్రముఖులు ఆటగాళ్లుగా, ప్రముఖ నిర్మాతలు జట్టు యజమానులుగా లీగ్‌లో కొంత భాగం తెలుగు సినిమా పరిశ్రమ కోసం సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి నిధులుసమకూరుస్తుంది. హైదరాబాద్, 21 డిసెంబర్ 2025 వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ సమ్మేళనం అయిన ఈ బి జి గ్రూప్, ఆదివారం రోజు తెలుగు చలనచిత్ర పరిశ్రమ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రీమియం క్రికెట్ మరియు వినోద లీగ్ అయిన టాలీవుడ్ ప్రో లీగ్ ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ లీగ్‌ను హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు లాంఛనంగా ఆవిష్కరించారు, ఆయన టాలీవుడ్ ప్రోలీగ్ గౌరవ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్మాణాత్మకమైన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే లీగ్ ఫార్మాట్‌లో సినిమా మరియు క్రికెట్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. దిగ్గజ భారత క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్ , సురేష్ రైనా, హీరోయిన్ రాశి ఖన్నా, సోను సుథ్, మ్యూజిక్ డైరెక్టర్ థమన్, కూడా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు, ఈ చొరవకు తమ మద్దతును అందించారు. ఈ వేడుకలో సినీ ప్రముఖులు డినో మోరియా, ఆశిష్ విద్యార్థి , మురళీశర్మ, ,పాల్గొన్నారు. టాలీవుడ్ ప్రో లీగ్ ఆరు జట్లతో కూడిన ఫ్రాంచైజ్ ఆధారిత లీగ్‌గా ప్రణాళిక చేయబడింది, ఇది సంవత్సరానికి రెండు సీజన్‌లతో పోటీ క్రికెట్‌ను అభిమానుల మండలాలు, సంగీతం, కమ్యూనిటీ నిశ్చితార్థం మరియు అధిక నాణ్యత డిజిటల్ కంటెంట్‌తో కలుపుతుంది. సెలబ్రిటీలను ఆటగాళ్లుగా మరియు ప్రముఖ నిర్మాతలను జట్టు యజమానులుగా కలిగి ఉన్న టి పి ఎల్ బలమైన జాతీయ దృశ్యమానతతో మార్క్యూ స్పోర్ట్స్ఎంటర్‌టైన్‌మెంట్ ఆస్తిగా పరిణామం చెందాలని ఊహించబడింది. దాని సామాజిక నిబద్ధతను బలోపేతం చేస్తూ, లీగ్ ఆదాయంలో కొంత భాగాన్ని చలనచిత్ర సోదరుల సంక్షేమ కార్యక్రమాలకుమళ్ళించబడుతుంది. టాలీవుడ్ ప్రోలీగ్ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ టి పి ఎల్ అనేది మన పరిశ్రమను ఒక ఉమ్మడి వేదికపైకి తీసుకువచ్చే ఒక అర్థవంతమైన చొరవ. ఇది సినిమాకు ప్రతి సహకారిని జరుపుకుంటుంది, తెలుగు సినిమా సోదరభావంలో గర్వం ఐక్యతను సృష్టిస్తుంది. క్రీడ, సంస్కృతి మరియు ఉద్దేశ్యాన్ని మిళితం చేసే లీగ్‌తో అనుబంధం కలిగి ఉండటం నాకు గౌరవంగా ఉంది అని బలమైన పాలన, వృత్తి నైపుణ్యం, సమగ్రతతో రూపొందించబడిన టాలీవుడ్ ప్రో లీగ్, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న క్రీడా–వినోద పర్యావరణ వ్యవస్థలో కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది, ఇక్కడ సినిమా క్రికెట్‌ను కలుస్తుంది. టాలీవుడ్ ప్రోలీగ్ గురించి టాలీవుడ్ ప్రోలీగ్ అనేది క్రీడ, సంస్కృతి, సమాజం ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమను ఏకం చేయడానికి ఉద్దేశించిన ప్రీమియం క్రికెట్ లీగ్. ఐక్యత, గౌరవం, దీర్ఘకాలిక దృక్పథం సూత్రాలపై నిర్మించబడిన టి పి ఎల్, అధిక శక్తితో కూడిన, వృత్తిపరంగా నిర్వహించబడే అభిమానుల అనుభవాన్ని అందిస్తూ సినిమా యొక్క ప్రతి క్రాఫ్ట్‌ను జరుపుకుంటుంది అని ఈ మ్యాచ్ ఉప్పల్ స్టేడియంలో జరగనుందని టి పి ఎల్ ప్రోలీగ్ ఫౌండర్ వంశీ తెలిపారు.

# బిగ్ బాస్ సీజన్–9 విన్నర్ కల్యాణ్ పడాల...

**ప్రైజ్ మనీతో పాటు కారు కూడా సొంతం**

**బిగ్‌బాస్ తెలుగు 9 టైటిల్ గెలుచుకున్న కల్యాణ్ పడాల**

**రన్నరప్‌గా నిలిచిన తనూజ**

**రూ. 15 లక్షలు తీసుకుని పోటీ నుంచి తప్పుకున్న డెమోన్ పవన్**

**ఫైనల్‌లో ఐదో స్థానంలో సంజన, నాలుగో స్థానంలో ఇమ్మాన్యుయేల్**

**విజేతకు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ, ట్రోఫీ అందజేత**



తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 9 ముగిసింది. ఎన్నో నాటకీయ పరిణామాలు, ఉత్కంఠభరిత క్షణాల మధ్య జరిగిన గ్రాండ్ ఫినాలేలో కల్యాణ్ పడాల విజేతగా నిలిచారు. హోస్ట్ అక్కినేని నాగార్జున చేతుల మీదుగా ఆయన ట్రోఫీతో పాటు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ అందుకున్నారు. తనూజ రన్నరప్‌గా నిలిచారు. కల్యాణ్ కు విన్నర్ చెక్ తో పాటు బ్రాండ్ న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ కారు, 'రాఫ్' నుంచి రూ.5 లక్షల చెక్ కూడా లభించడం విశేషం. ఫైనల్ రేసులో ఐదుగురు కంటెస్టెంట్లు నిలవగా, ఆదివారం జరిగిన ఫినాలేలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తొలుత నటి సంజన గల్రానీ ఐదో స్థానంతో ఎలిమినేట్ అయ్యారు. టాప్–3లో ఉంటానని భావించిన ఆమె ఈ ఫలితంతో షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత, టైటిల్ ఫేవరెట్లలో ఒకరిగా ఉన్న కమెడియన్ ఇమ్మాన్యుయేల్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఆయన ఎలిమినేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది.

## జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద 'సిరిమల్లె శారీస్' షోరూమ్‌ను ప్రారంభించిన హీరోయిన్ సమంత

**చీరలు అమ్మాయిలకు మంచి స్నేహితురాళ్లు అని సమంత వ్యాఖ్యలు**

**సిరిమల్లె షోరూమ్ లో చీరల కలెక్షన్ బాగుందని వెల్లడి**

**షోరూమ్ వద్దకు భారీగా తరలివచ్చిన సమంత అభిమానులు**




ప్రముఖ నటి సమంత ఈ రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఫ్యాషన్ ప్రియులు, సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు మరియు సమంత అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చీరలు ప్రతి అమ్మాయికి మంచి స్నేహితురాళ్లు అని అభివర్ణించారు. ఈ సిరిమల్లె షోరూమ్ లో శారీ కలెక్షన్లు చాలా బాగున్నాయి అని తెలిపారు. అంతేకాదు, భారతీయ హస్తకళలు మరియు చేనేత శారీల ప్రాధాన్యతను కూడా సమంత వివరించారు భారతదేశపు సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. సిరిమల్లె శారీస్ షోరూమ్ వ్యవస్థాపకురాలు సౌజన్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ షోరూమ్ ప్రారంభం తమ బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంతృప్తి పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు మరియు సంప్రదాయాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉండే ప్రతి కలెక్షన్స్ కస్టమర్ అభిరుచి మేరకు తయారు చేయిస్తామని అన్నారు.

## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

**మావోయిస్టులకు మద్దతిచ్చారన్న ఆరోపణలతో గాదె ఇన్నయ్య అరెస్ట్**

**జనగామ జిల్లాలోని అనాథాశ్రమంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ**

**మావోయిస్టు నేత వికల్ప్ అంత్యక్రియల్లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అభియోగం**

**ఉపా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు**

**ఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ**



మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది. నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (%దీచీూ%)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది.



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం..!

**వేములపల్లి, డిసెంబర్ 21 ప్రభాత సూర్య:** ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం మండలంలోని రావులపెంట గ్రామంలో వైయస్ జగన్ యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి..జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జై జగన్ అంటూ.. నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే: సీఈసీ జ్ఞానేశ్ కుమార్

**ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందన్న సీఈసీ**

**బీహార్‌లోని విజయవంతమైన నమూనాను ఇక్కడ అమలు చేయనున్నట్లు వెల్లడి**

**భారత ఎన్నికల వ్యవస్థకు బూత్ స్థాయి అధికారులే వెన్నెముక అని వ్యాఖ్య**

**పట్టణ ఓటర్ల ఉదాసీనత వల్లే పోలింగ్ శాతం తగ్గుతోందని స్పష్టం**




ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (%ూ×=%) విషయంలో తెలంగాణ త్వరలో దేశానికే ఆదర్శంగా నిలవనుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వో) సమావేశంలో ఆయన మాట్లాడారు. తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే జరగనుందని తెలిపారు. ఇటీవలే బీహార్‌లో ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసిన ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. అక్కడ సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నా, ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని, రీపోలింగ్ లేదా రీకౌంటింగ్ అవసరం రాలేదని గుర్తుచేశారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఆయన అభినందించారు. భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక అని, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయం వారి నిబద్ధత, కృషిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటానికి ఓటర్ల ఉదాసీనతే ప్రధాన కారణమని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుంటూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రపంచమంతా భారత ఎన్నికల ప్రక్రియను ఎంతో ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 1995లో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్‌లో సభ్యదేశంగా చేరిన భారత్, మూడు దశాబ్దాల తర్వాత దానికి ఛైర్మన్‌గా ఎదగడం గర్వకారణమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్ మన్ కృష్ణచైతన్య ఆత్మహత్యాయత్నం!

**హైదరాబాద్ లో కలకలం**

**తన నివాసంలో సర్వీస్ గన్ తో కాల్చుకున్న కృష్ణచైతన్య**

**ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స**

**బతికే అవకాశాలు అంతంతమాత్రంగా ఉన్నాయని వైద్యులు చెప్పారన్న రంగనాథ్**




హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వద్ద గన్ మన్ గా పనిచేస్తున్న కృష్ణచైతన్య ఆత్మహత్యాయత్నం చేశాడు. కృష్ణచైతన్య ఈ ఉదయం తన ఇంట్లో సర్వీస్ గన్ తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నం చేయగా, అతడిని కుటుంబ సభ్యులు హుటాహుటీన హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం కృష్ణచైతన్య ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాగా, ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ కామినేని ఆసుపత్రికి చేరుకుని, వైద్యులతో మాట్లాడి అతడి పరిస్థితిని తెలుసుకున్నారు. కృష్ణచైతన్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కృష్ణచైతన్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, అతడు బతికే అవకాశాలు అంతంతమాత్రమేనని వైద్యులు చెప్పారని వెల్లడించారు.

# పరాజయాల్ని అంగీకరించకపోతే.. కొత్తగా ఏం ఇవ్వలేం!



"మేము నటులం.. కాబట్టి వైఫల్యాలను కూడా అనుమతిస్తేనే కెరీర్‌లో ముందడుగు వేయగలం" అని అంటోంది కథానాయిక పూజా హెగ్డే. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను మెప్పించే ఈ భామ సందడి ప్రస్తుతం తెలుగులో తక్కువైనా.. తమిళంలో మాత్రం జోరు చూపిస్తోంది. ఇటీవలే 'రెట్రో' సినిమాతో తెరపైకి వచ్చిన ఈమె.. త్వరలో విజయ్‌తో కలిసి 'జన నాయగన్'తో అభిమానుల్ని పలకరించడానికి సన్నద్ధమవుతోంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజ.. బాక్సాఫీసు వైఫల్యాలను, తన సినీప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. "విజయ్ నేను కలిసి నటించిన 'బీస్ట్' సినిమా కథ, మ్యూజిక్ పరంగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పుడు మరోసారి 'జన నాయగన్'లో ఆయనతో పనిచేయడం ఉత్సాహంగా ఉంది. అద్భుతమైన నటుడు విజయ్. కానీ ఇదే ఆయన చివరి చిత్రం కావడం బాధాకరంగా ఉంది. నా దృష్టిలో ఇదొక చేదు వార్త. ఎందుకంటే నాతో పాటు చాలా మంది అభిమానులు విజయ్ సినిమాల్ని ఇష్టపడతారు. ఆయన చిత్రాల కోసం ఎదురుచూసిన రోజులూ ఉన్నాయి".


**సాధించాల్సింది ఇంకా ఉంది**

"ఈ మధ్య కాలంలో నేను నటించిన 'సర్కస్', 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్', 'దేవా' లాంటి చిత్రాలు బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాల్ని ఇవ్వలేకపోయాయి. కొన్నేళ్లుగా నా కెరీర్‌లో విజయం అనే పదానికి నిర్వచనమే మారిపోయిందని తెలుసు. కానీ ఈ దశ నాకు చాలా ముఖ్యమైంది. ఇప్పుడు నా రాబోయే సినిమాలు.. భవిష్యత్తు ప్రాజెక్టులు నేను ఎలాంటి నటిని అనే విషయాన్ని ప్రేక్షకులకు మరోసారి చూపిస్తుందని ఆశిస్తున్నా. నిజం చెప్పాలంటే సినిమా నేపథ్యం నుంచి వచ్చిన నాలాంటి వాళ్లు చాలా మందే ఉన్నారు చిత్రపరిశ్రమలో. వారందరూ అవకాశాలను దక్కించుకోవాలంటే చాలా కష్టపడాలి. ఎన్నో సవాళ్లు, అనుభవాలతో సినీరంగంలో ప్రస్తుతం నేను ఒక స్థాయిలో ఉన్నాను. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది".

**హెచ్చుతగ్గులు అనేవి సాధారణం**

"కొన్ని సినిమాల్లోని పాత్రల్లో నటిస్తున్నప్పుడు అందులో జీవిస్తాం. ఆ పాత్రలో మమ్మల్ని మేము ఊహించుకుంటాం. ఒక వేళ అది హిట్ కాకపోతే ఆశ్చర్యానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మేము నటులం.. విఫలమవ్వడాన్ని కూడా స్వీకరించాలి. ఒక వేళ దాన్ని అంగీకరించకపోతే.. మేము కొత్తగా ప్రేక్షకులకు ఏమి ఇవ్వలేము. కొన్నిసార్లు అంచనాలు పెట్టుకున్న చిత్రాలే బోల్తా పడతాయి.

# చెత్త సినిమాలు చేశా.. అందరూ దూరం పెట్టారు, ఛాన్సుల్లేక..: బాలీవుడ్ నటి



కోయిల, బాద్‌షా, దిల్లగీ, పార్ట్‌నర్ వంటి బాలీవుడ్ హిట్ సినిమాల్లో నటించింది. హిందీ బిగ్‌బాస్ 8వ సీజన్‌లోనూ పాల్గొంది. బుల్లితెరపైనా పలు సీరియల్స్‌లో తళుక్కుమని మెరిసింది. అయితే కొన్ని చెత్త సినిమాలను సెలక్ట్ చేసుకోవడం వల్ల అవకాశాలు తగ్గడంతో బుల్లితెరకు షిఫ్ట్ కావాల్సి వచ్చిందంటోంది. ఇన్‌స్టంట్ బాలీవుడ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీప్శిఖ మాట్లాడుతూ.. నేను తీసుకున్న కొన్ని తప్పుడు నిర్ణయాలు కెరీర్‌ను దెబ్బకొట్టాయి. అప్పట్లో ఎలా ఉండేదంటే.. యశ్ రాజ్, సుభాష్ వంటివారు నిర్మించేవి మాత్రమే ఏ గ్రేడ్ సినిమాలుగా పరిగణించేవారు. కొత్త నిర్మాణ సంస్థ ఏదైనా ప్రాజెక్ట్ చేస్తుందంటే అది బీ గ్రేడ్ సినిమాలకిందే లెక్కేసేవారు. నాకు ఏవి సెలక్ట్ చేసుకోవాలనేది అర్థం కాలేదు. పైగా నా ఫ్యామిలీలో ఎవరికీ సినీరంగంతో పరిచయమే లేదు. కానీ సినీరంగంలో మనకు సలహాలిచ్చే వ్యక్తి ఉంటే బాగుంటుందని నాకిప్పుడనిపిస్తుంది. సినిమాల ఎంపికలో చాలా తప్పులు చేశాను. మా తాతయ్య ఏమనేవారంటే.. ఏ పనీ చిన్నది, పెద్దది అని వ్యత్యాసం చూపించకూడదనేవారు. ఏదైనా పనే అనేవారు. దాన్ని నేను సీరియస్‌గా తీసుకున్నాను. అందుకనే నాకు ఏ అవకాశం వచ్చినా ముందూవెనకా ఆలోచించకుండా చేసుకుంటూ పోయాను. ఈ క్రమంలో ఎన్నో చెత్త సినిమాలు చేశా.. అవి ఇప్పటికీ రిలీజ్ కాకుండా ఆగిపోయాయి. కొన్ని విడుదలయ్యాయి.. కానీ, అవి నా కెరీర్‌ను దెబ్బకొట్టాయి. ఉదాహరణకు ట్రేడ్ గైడ్ అనే సినిమా చేసినప్పుడు ఓ పోస్టర్ వదిలారు. అప్పటికే నేను చాలా పెద్ద సినిమాలకు సంతకం చేశాను. కానీ ఆ పోస్టర్ చూశాక నేను బీ గ్రేడ్ సినిమాలు చేస్తున్నానని పక్కన పెట్టేశారు. నాకు విషయం అర్థమయ్యేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

# ఎస్‌ఎస్‌ఎంబీ29'లో మాధవన్?



కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న 'ఎస్‌ఎస్‌ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) చిత్రం చకచకా చిత్రీకరణ పూర్తి చేసుకుంటోంది. ఇందులో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నప్పటికీ.. ఇంతవరకు వాళ్ల పాత్రలకు సంబంధించి ఏ అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా, ఇప్పుడీ సినిమాలో ప్రముఖ నటుడు ఆర్.మాధవన్ భాగం కానున్నట్లు సమాచారం అందుతోంది. దీంట్లోని ఓ కీలక పాత్ర కోసం చిత్ర బృందం ఆయన్ని సంప్రదించినట్లు తెలిసింది. త్వరలోనే ఆయన సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇది అటవీ నేపథ్యంలో సాగే ప్రపంచాన్ని చుట్టేసే సాహసికుడి కథగా రూపొందుతున్నట్లు వార్తలొస్తున్నాయి. దీన్ని భారీ బడ్జెట్‌తో నిర్మాత కె.ఎల్ నారాయణ నిర్మిస్తున్నారు.

# నన్ను దెయ్యమంటూ వెక్కిరించారు ప్రముఖ కమెడియన్ కుమార్తె



**బా**లీవుడ్ ప్రముఖ హాస్య నటుడు జానీ లీవర్ కుమార్తెగా సినీ ప్రియులకు సుపరిచితురాలయ్యారు జేమీ లీవర్ తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సినీ ఇండస్ట్రీలోనే కాకుండా వ్యక్తిగతంగానూ తాను ఎదుర్కొన్న వేధింపుల గురించి వెల్లడించారు. శరీర రంగును ఆధారంగా చేసుకుని చాలామంది తనని వెక్కిరించారని చెప్పారు. తెల్లగా మారమని సూచించారన్నారు. "నేను ఒకింత నల్లగా ఉంటాను. శరీర రంగు విషయంలో నేనెప్పుడూ బాధపడలేదు. కానీ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. "నువ్వు అందహీనంగా ఉన్నావు. దెయ్యంలా ఉన్నావు. ఇండస్ట్రీలో నీకు పని దొరకడం కష్టం. " అని ఎంతోమంది నన్ను ఎన్నో రకాలుగా మాటలన్నారు. చిన్నతనం నుంచి నా రంగు విషయంలో ఇలాంటి మాటలే వింటున్నా. నన్ను చూసిన వాళ్లు.. సౌందర్య ఉత్పత్తులు వాడొచ్చు కదా అని చెప్పేవారు. జీవితంలో నేను విజయం సాధించాలంటే ముందు తెల్లగా మారాలని అందరూ అనుకున్నారు. నిజం చెప్పాలంటే ఎంతోమంది ఇలాంటి విమర్శలు ఎదుర్కొంటున్నారు. శరీర రంగు అనేది మన సమాజంలో ఉన్న సమస్య" అని ఆమె చెప్పారు. రంగు మాత్రమే కాకుండా శరీరాకృతి విషయంలో సొంత కుటుంబ సభ్యుల నుంచీ విమర్శలు ఎదురైనట్లు ఆమె తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో ఆమె బాల్యంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని బయటపెట్టారు. "చిన్నతనం నుంచి జీవితంలో నేను ఏదో ఒక సమస్య ఎదుర్కొంటూనే ఉన్నా. స్కూల్ చదువుకునే రోజుల్లో నన్ను, నా స్నేహితురాలిని ఒక వ్యక్తి ఇబ్బందిపెట్టాలని చూశాడు. అతడి ప్రవర్తన వల్ల నాకెంతో భయం వేసింది.

# బాలీవుడ్ నటి నోరా ఫతేహి కారుకు ప్రమాదం..

**తలకు స్వల్ప గాయాలు**

**మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ ఢీకొట్టడంతో ఘటన**

**స్వల్ప గాయాలయ్యాయని, ప్రస్తుతం క్షేమంగా ఉన్నానని వెల్లడి**

**ప్రమాదం చాలా భయానకంగా, బాధాకరంగా అనిపించిందన్న నటి**

బాలీవుడ్ ప్రముఖ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహి ముంబైలో జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఆమె ప్రయాణిస్తున్న కారును మద్యం మత్తులో ఉన్న ఓ డ్రైవర్ బలంగా ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో సన్‌బర్న్ ఫెస్టివల్‌లో ప్రదర్శన ఇచ్చేందుకు వెళ్తుండగా నోరా ఫతేహి కారు ప్రమాదానికి గురైంది. మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తి ఆమె కారును ఢీకొట్టాడు. దీంతో ఆమెను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఆమెకు తీవ్రమైన గాయాలేవీ కాలేదని, ఆరోగ్యం నిలకడగా ఉందని పోలీసులు ధ్రువీకరించారు. ప్రమాదం అనంతరం నోరా ఫతేహి తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. "నేనొక తీవ్రమైన కారు ప్రమాదానికి గురయ్యాను. తాగి నడుపుతున్న వ్యక్తి నా కారును ఢీకొట్టాడు. ఆ దెబ్బకు నేను కారులో అటు ఇటు పడిపోయాను. నా తల కిటికీకి బలంగా తగిలింది" అని ఆమె వివరించారు. ఈ ఘటన చాలా భయంకరంగా, బాధాకరంగా అనిపించిందని, తన ప్రాణాలు కళ్ల ముందే కదిలినట్లు అనిపించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు స్వల్ప గాయాలు, వాపులు ఉన్నాయని, కొంతకాలం నొప్పితో బాధపడాల్సిందేనని తెలిపారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ముంబై పోలీసులు.. నిందితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

